సోమవారం, తెలంగాణ
11 ఆగస్టు 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం



## తెలంగాణ ఉద్యమ నాయకురాలు తూతా నాగమణి మృతి నివాళులర్పించిన మండల బిఆర్ఎస్ నాయకులు



**దమ్మపేట, ఆగస్టు 10(నినాదం):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషిచేసిన మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు తూతా నాగమణి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో ఆదివారం ఆమె నివాసంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు ఆమె మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్ తదితరులు ఉన్నారు.

## కుటుంబ బంధాలకు రక్షాబంధన్ ప్రతీక: కేఎల్ఆర్



**మహేశ్వరం ఆగస్టు 10 (నినాదం న్యూస్):** రక్తబంధం, ఆప్యాయత, పరస్పర పరిరక్షణకు ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పిలుపునిచ్చారు. ఆదివారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో పలువురు మహిళలు కేఎల్ఆర్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. చెల్లెమ్మలు రాఖీ కడితే, కేఎల్ఆర్ వారిని ఆశీర్వదిస్తూ, భవిష్యత్‌లో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. "కుటుంబ వ్యవస్థ బలపడటానికి ఆస్తులు కాదు – ఆత్మీయతే ప్రధానము. రాఖీ ఈ ఆత్మీయత, రక్షణ బంధానికి ప్రతీక" అని ఆయన అన్నారు. మహిళల సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక, సామాజిక అవకాశాలను విస్తృతంగా కల్పించేందుకు కృషి చేస్తున్నారని కేఎల్ఆర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ అభివృద్ధికి బాటలు వేసేందుకు నేడు పలు అభివృద్ధి పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేయనున్నారు. రూ.15 కోట్ల 83 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణము పనులకు, పలు అభివృద్ధి పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పాత్రికేయ మిత్రులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ వారు కోరారు.

## ఇంద్ర పార్క్ వద్ద పెన్షనర్ల మహా ధర్నాకు కదలిరండి




**అల్వాల్, ఆగస్టు 10 (నినాదం న్యూస్):** పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీన ఉదయం 11 గంటలకు ఇందిరాపార్కు వద్ద తెలంగాణ ప్రభుత్వ పెన్షనారుల సంఘాల సమన్వయ కమిటీ మహాధర్నా నిర్వహించనుంది. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవట్లేదని కమిటీ చైర్మన్ కె. లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు, 2024 ఏప్రిల్ నుంచి పదవీ విరమణ పొందిన వారందరికీ ఏక మొత్తంలో బెనిఫిట్స్ చెల్లింపు, రూ.398తో నియమితులైన స్పెషల్ టీచర్లకు వారి సర్వీసు కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ల అందజేత, ప్రత్యేకంగా పెన్షనర్ల డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలనే డిమాండ్లను పరిష్కరించాలని చలో హైదరాబాద్కు పిలుపునిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధం రాఖీ తో బలపడే బంధం



**మహేశ్వరం, ఆగస్టు 10 (నినాదం న్యూస్):** ప్రేమ, పరిరక్షణ, నమ్మకం కలిసిన ఆత్మీయ పండుగ రాఖీ అని మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ అన్నారు. రాఖీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మన జీవితంలో కొన్ని బం ధాలు మాటల్లో చెప్పలేనివి అవి రక్తసంబంధం కావొచ్చు, ఆత్మీయత కావొచ్చు. కానీ అన్న-చెల్లెళ్ల బంధం మాత్రం ఎంతో ప్రత్యేకం. రాఖీ పండుగ ఆ బంధానికి ప్రతీక. ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి రోజున చెల్లెలు తన అన్నకు రాఖీ కట్టి ఆయురారోగ్యాలతో ఉండా లని కోరుకుంటుంది. అన్న తన చెల్లికి జీవితాంతం రక్షణగా ఉంటానని మాట ఇస్తాడు" అన్నారు. నేటి వేగవంతమైన జీవనంలో రాఖీ పండుగ అన్న చెల్లెళ్లను మళ్లీ దగ్గర చేస్తుందని, పండుగ రోజున ఇంటి కి చేరిన అన్నలు, చెల్లెల్లు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటారని చెప్పారు. రాఖీ పండుగ మనకు ఇచ్చే సందేశం స్పష్టంగా ఒకటే బంధాలు కేవలం రక్త సంబంధాల వల్లే కాదు అవి మనసు, మమ కారం, పరిరక్షణతో మరింత బలపడతాయని నాయక్‌అన్నారు.

## రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ

**మల్హర్ ఆగష్టు 10 (నినాదం):** ఈ రోజు మల్హర్ రావు మండలంలో వల్లెంకుంట తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయితే ప్రకాష్ రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందిన వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు.



# తెలంగాణ బీసీలకు అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్




**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం):** బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బీసీ ల కి 42 శాతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ తీర్మానం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కోసం పంపిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులుముతున్నదని విమర్శించారు. రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక,రాజకీయ,సామాజిక, సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని,అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని భావిస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు. చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, ఆ దిశగా బీసీ రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఉండి రాష్ట్రానికి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. అసెంబ్లీలో బిల్లుకు మద్దతిచ్చి చేతులు దులుపుకొని ఇప్పుడు మతం రంగు పులమడం బిజెపి దివాలా కోరు రాజకీయ విధానాలకు నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. బిజెపి నాయకులు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తొండి మాటలు మాట్లాడుతూ బిసి వర్గాలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి సైతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తున్నదని అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలని సిపిఎం పోరాడుతుంటే,సిపిఎం నాయకులను రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులు చేస్తూ నిర్బంధాలను కొనసాగిస్తున్నదని విమర్శించారు.కే. పక్ష రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రం పై పోరాడాలన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. బిజెపి పార్టీ, నాయకుల ద్వంద నీతిని ప్రజల్లో ఎక్కడికక్కడ ఎండగడతామన్నారు.బీసీలకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేస్తామన్నారు.కుల గణన జరపాలని దేశవ్యాప్తంగా డిమాండ్ వస్తుప్పటికీ,నాన్చుడు ధోరణిని ప్రదర్శిస్తున్న బిజెపికి ప్రజా పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాలని ఆ దిశగా పోరాడుతున్న సిపిఎం పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతును ఇచ్చి పోరాటాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దాట్ల రత్నాకర్, మాట్ల చిరంజీవి,ఇమ్మడి శ్రీకాంత్, శనిగరపు కొమురయ్య, ఉమా సరోజన, ములుగూరు ప్రేమ్ కుమార్, ఆకునూరి సుధాకర్, వడ్లూరు లక్ష్మీనారాయణ శంకర్ తదితరులు పాల్గొన్నారు .

# బీసీలకు 42 శాతంపై పార్లమెంటులో చట్టం తేవాలి







- డిమాండ్ చేస్తూ ఈసీఐఎల్ చౌరస్తాలో సిపిఎం ధర్నా
- బిజెపి వైఖరిపై మండిపడిన కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య

**మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు10( నినాదం):** బీసీ బిల్లు ద్వారా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బిల్లు తీసుకురావాలని ఈసీఐఎల్ చౌరస్తాలో సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆదివారం ధర్నా నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎస్.వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపారని దానిని ఆమోదించకుండా, పార్లమెంట్లో చట్టం చేయకుండా బిజెపి నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే గవర్నర్ ఆమోదించకుండా పైకి పంపటం సరికాదని అన్నారు. రాష్ట్రంలోని ఇద్దరు బిజెపి కేంద్ర మంత్రులు, 8మంది ఎంపీలు, 8మంది ఎమ్మెల్యేలు ఉండి కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేసి పార్లమెంటులో చట్టం కోసం ప్రయత్నించటం లేదని నిలదీశారు. తెలంగాణలో ముస్లింల కోసమే బీసీ రిజర్వేషన్లు తెచ్చినట్టు బిజెపి వక్రీకరించి చూపించి బిసి వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తుందని అన్నారు. బీసీ రిజర్వేషన్లు మతం ప్రాతిపదికన ఉండవని, వివిధ మతాలలో ఉన్న వెనకబడిన తరగతుల వారికి ఇచ్చే రిజర్వేషన్లు అని వివరించారు. బిజెపి పాలిత రాష్ట్రాలు గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అమలు జరిగే బీసీ రిజర్వేషన్లలోనూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధ మతాల్లో ఉన్న వెనుకబడిన తరగతులకు అమలు జరుగుతున్నట్టుగా చెప్పారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేని అభ్యంతరాలు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఎందుకు వ్యక్తం చేస్తుంది అని ప్రశ్నించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య మత ప్రాతిపదికన చీలికలు తీసుకువచ్చి రాజకీయ లబ్ధి పొందడానికే బీజేపీ నాటకాలు ఆడుతోందని తెలిపారు. బిజెపి వ్యవహారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి చేసి పార్లమెంటులో చట్టం చేయాలని, బిసి లకు 42% రిజర్వేషన్లు అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చేందుకు కృషి చేయాలని తద్వారా బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశం పై రాష్ట్రంలో కలిసివచ్చే రాజకీయ పార్టీలను, శక్తులను అన్ని కలిపి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మెడలు వంచి పార్లమెంటులో చట్టం చేసేందుకు కలిసి పోరాడాలని, అందుకు బదులుగా తామొక్కరే ఒంటరిగా చేయడం సరికాదని హితవు పలికారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు సమైక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన తరగతులకు కొంత ఉపశమనం కలిగించే బీసీ రిజర్వేషన్లకు సిపిఎం నిలబడి కృషి చేస్తుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి, జె.చంద్రశేఖర్, ఎర్ర అశోక్, జి.శ్రీనివాసులు, ఐ.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.శ్రీనివాస్, జి.లక్ష్మణ్, శంకర్, గణేష్, వరప్రసాద్, విజయ, కృపాసాగర్, దేవిరెడ్డి, రమేష్, నర్సింగ్ రావు, జి.యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, కార్తీక్ ,అవినాష్ పాల్గొన్నారు.

# ఘనంగా డివిఆర్ జన్మదిన వేడుకలు




- ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాలు
- రోడ్డు నిర్మాణం కోసం డివిఆర్ లక్ష విరాళం
- అభిమాన నాయకుని పుట్టినరోజున కథల పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ

**చేవెళ్ల ఆగస్టు 10(నినాదం):** చేవెళ్ల శ్రీమంతుడు ప్రజా నాయకుడు సేవకుడు చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిఏసిఎస్ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత సామాజికవేత రామకృష్ణ సహకారంతో గాంధీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా రక్తదాన శిబిరం బీర్ల గణేష్ ఉదయ మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. 65 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

**పుట్టినరోజు సందర్భంగా లక్ష విరాళం..**

చేవెళ్ల బాలికల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం పాఠశాల ముందు రోడ్డు ఏర్పాటుకు రెడ్డి శెట్టి శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాల 1990 ఏడవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు చిన్నారెడ్డి కనకమామిడి తిరుపతిరెడ్డి దేవర వెంకట్ రెడ్డి అమరేందర్ యాదవ్ మల్గారి లక్ష్మారెడ్డి గడ్డం దయానంద్ సభ్యులు ఐదు లక్షలు విరాళం అందజేయగా డివిఆర్ తన పుట్టినరోజు సందర్భంగా అదనంగా లక్ష రూపాయలు విరాళం అందజేశారు. అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాల బాలుర పాఠశాల కస్తూర్బా బాలికల వసతి గృహంలో మైనార్టీ నాయకులు ఖదీర్ పాషా, సయ్యద్ ఫరుక్ కథల పుస్తకాలను డివిఆర్ చేతిలో మీదుగా పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ అజిత్ (లియాకత్) కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినీలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తనపై అభిమానంతో సేవా కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరికి డివిఆర్ ధన్యవాదాలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ గుప్తా, మాజీ జడ్పిటిసి కాలే శ్రీకాంత్, అత్తేలి రవీంద్ర రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సుశాంత్, మైనార్టీ నాయకులు హలీం, రషీద్, రఫిక్, ఖదీర్, సిపిఐ కాలనీ వాసులు మహేష్ బాబు, భాను, మదన్, గుత్తి మల్లేష్, మల్లారెడ్డి, రాజీ రెడ్డి, కార్తీక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





### కరోనా సమయంలో ఆపద్బాంధవుడిలా నిలిచిన

## ఇంతియాజ్ సేవలు అమోఘం

- బదిలీపై వెళ్లిన ఎండి ఇంతియాజ్
- ముస్లిం మైనారిటీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం





**జవహర్‌నగర్ ఆగస్టు 10 (నినాదం ):** ఆపత్కాల సమయంలో ఆపద్బాంధవుడుగా నిలిచిన వారే గొప్ప వ్యక్తులని ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పనిచేసే వారే ఉత్తమ వ్యక్తులని జవహర్ నగర్ ముస్లిం మైనార్టీ యూత్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎండి ఇంతియాజ్( పీసీ) ని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి 2025 వ సంవత్సరం వరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో గత ఆరు సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్కు వెళ్లిన కానిస్టేబుల్ ఇంతియాజ్ సేవలు అమోఘం అన్నారు. కోవిడ్ సమయంలో కరోనా ద్వారా చనిపోయిన వ్యక్తుల మృతదేహాలు దాదాపు 300 మంది పైన మృతదేహాలను కుల మతాలకు అతీతంగా అంత్యక్రియలు నిర్వహించిన గొప్ప వ్యక్తి ఇంతియాజేనని శ్లాగించారు. కరోనా సమయంలో బాధితులకు మందులు ఆహార పదార్థాలు నిత్యావసర వస్తువులు అందించిన ఘనత ఇంతియాజ్ కే దక్కుతుందని తెలిపారు. 2024 సంవత్సరంలో సాయిబాబా నగర్ వాసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సలహాలతో మంచి తర్ఫీదుతో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యేటట్టు తగు సూచనలు ఇచ్చి వారి ఉద్యోగాలు సాధించడంలో తోడ్పడ్డ ఇంతియాజ్ ఘనత అమోఘమన్నారు. అనంతరం జవహర్ నగర్ ముస్లిం మైనార్టీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ చేతులమీదుగా ఇంతియాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ బాషా, ముజఫర్, అన్వర్ ,వహీద్ ,గౌస్, గఫూర్ అస్లాం, స్థానిక యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కల్వకుర్తి డివిజనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా గార్లపాటి సతీష్ కుమార్ నియామకం



**మహేశ్వరం ఆగస్టు 10 (నినాదం న్యూస్)**

ఈ రోజు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ బోర్డ్ ఉప కార్యాలయంలో గౌరవప్రదమైన వేడుక జరిగింది. ఈ సందర్భంగా గార్లపాటి సతీష్ కుమార్‌ను కల్వకుర్తి డివిజనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా నియమించారు. తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలి చంద్రు గారు మాట్లాడుతూ, డివిజన్‌లో జరిగే అవకతవకలు, మానవ హక్కుల ఉల్లంఘనలు ఎక్కడా చోటుచేసుకోకుండా బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. కొత్తగా నియమితులైన గార్లపాటి సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ, "నాకు అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా నిర్వర్తిస్తాను. కల్వకుర్తి నియోజకవర్గంలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరగకుండా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఎల్లా సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కీలకపాత్ర పోషిస్తుందని, ఈ నియామకం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాక, కొత్తగా ఎన్నికైన సతీష్ కుమార్ గారికి హాజరైన ప్రతినిధులు, నాయకులు, సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.